ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి.. ఒకరి మృతి 2

యువ వెలుగు
PRGI: TGTEL/26/A6429
E- Paper, www.yuvavelugu.com తెలుగు దిన పత్రిక

తెలుగు దిన పత్రికలో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను
మండలం। నియోజకవర్గం। జిల్లా వారీగా రిపోర్టర్లు కావలెను
9908502602

నల్గొండ | సంపుటి : 1 | సంచిక : 32 | పేజీలు : 4 | అక్టోబర్ 5 సోమవారం 2026 | వెల రూ. 4.00/-
NALGONDA | VOL:1 | ISSUE: 32 | PAGES:4 | MONDAY OCTOBER 5 2026 | Rs. 4:00

# సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభ్యున్నతి



- 2029 నాటికి దేశంలో 75 వేల సహకార సంఘాలు: కిషన్‌రెడ్డి
- తూప్రాన్‌లో రూ.400 కోట్లతో అమూల్ డెయిరీ ప్లాంట్‌కు శంకుస్థాపన
- నెలల్లోనే పూర్తిచేసి, అందుబాటులోకి తెస్తామన్న కేంద్రమంత్రి
- హాజరైన మంత్రులు వివేక్, శ్రీధర్‌బాబు, ఎంపీ రఘునందన్

**మెదక్, అక్టోబరు 04 :**

సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభ్యున్నతి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణలో శ్వేత విప్లవం 2.0ను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా తూప్రాన్ మునిసిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద రూ.400 కోట్లతో అమూల్ సంస్థ నిర్మించతలపెట్టిన డెయిరీ ప్లాంట్ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ తెలంగాణ పాడి రైతుల ఆర్థిక భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. రానున్న 18 నెలల్లో ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని, స్థానిక మహిళలు, యువతకు ఉపాధి కల్పించడంతో పాటు పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చడమే లక్ష్యమని వెల్లడించారు. తూప్రాన్ డెయిరీ ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పాలు సేకరించి.. పెరుగు, మజ్జిగ, లస్సీ, పన్నీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి వంటి ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తామన్నారు. రైతులంతా సహకార సంఘాలుగా ఏర్పడితే దళారుల దోపిడీ, రాజకీయ జోక్యం తగ్గుతాయని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో శ్వేత విప్లవం 2.0లో భాగంగా 2029 నాటికి దేశవ్యాప్తంగా

(మిగతా 2వ పేజీలో..)

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విజిలెన్స్ దర్యాప్తు

తిరువనంతపురం : కేరళలో 2006లో చేపట్టిన కేరళ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్ (కేఎస్‌టీపీ) రోడ్డు పనుల్లో అవినీతి ఆరోపణలు, ఆ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న మలేసియా ఇంజినీర్ మృతి వ్యవహారంపై విజిలెన్స్ దర్యాప్తునకు కేరళ హోంమంత్రి రమేశ్ చెన్నితల ఆదేశించారు. అప్పట్లో ప్రస్తుత కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇతర విపక్షాలు జ్ఞానేశ్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. కేరళ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన జ్ఞానేశ్ కుమార్ కేంద్ర సర్వీసులకు వెళ్లే ముందు రాష్ట్రంలో పలు శాఖల్లో పనిచేశారు. కేపీసీసీ నేత మలయింకీజ్‌హు వేణుగోపాల్ శనివారం జ్ఞానేశ్ కుమార్‌పై దర్యాప్తు కోరుతూ ఫిర్యాదు చేయడంతో చెన్నితల ఈ ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదును పరిశీలించిన అనంతరం ఆరోపణల్లో ప్రాథమికంగా విచారణకు తగిన అంశాలు ఉన్నట్లు గుర్తించానని

(మిగతా 2వ పేజీలో..)



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు.. క్లిష్ట దశను దాటాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 04 :**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు పడిందని.. క్లిష్ట దశను దాటామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రమాదకరమైన షియర్ జోన్‌ను దాటి తవ్వకాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి ఉత్తమ్



(మిగతా 2వ పేజీలో..)

## కులగణన కోసం ప్రజా ఉద్యమం : మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 04 :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచేలా కులగణన నిర్వహించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులను భాగస్వామ్యం చేసి సమగ్రంగా కులగణన



(మిగతా 2వ పేజీలో..)

## గుజరాత్ 'చింతన్‌శివిర్'కు మంత్రి కోమటిరెడ్డి

### ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌తో భేటీ.. రాష్ట్రంలోని ప్రాజెక్టులపై చర్చ

**హైదరాబాద్, అక్టోబరు 04 :**

గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా జిల్లా ఎక్తానగర్‌లో స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సోమ, మంగళవారాల్లో జరిగే 'చింతన్ శివిర్-2026'కు రాష్ట్రం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కానున్నారు. ఆదివారం మధ్యాహ్నమే ఆర్ అండ్ బీ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్?సరాజ్, సీఈలు బి.వి.రావు, వసంత్‌నాయక్, ధర్మారెడ్డి ఇతర అధికారుల బృందంతో కలిసి మంత్రి

(మిగతా 2వ పేజీలో..)



## ముగిసిన ఆసియా క్రీడలు

### అలరించిన ముగింపు వేడుకలు

నగోయా : దాదాపు రెండు వారాల పాటు అభిమానులను కనువిందు చేసిన ప్రతిష్ఠాత్మకమైన ఆసియా క్రీడలకు తెరపడింది. జపాన్ వేదికగా జరిగిన ఈ మెగ క్రీడలు ఆదివారం



(మిగతా 2వ పేజీలో..)

యువ వెలుగు
PRGI: TGTEL/26/A6429
E- Paper, www.yuvavelugu.com తెలుగు దిన పత్రిక

# సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభ్యున్నతి

(మొదటి పేజీ తరువాయి)

75 వేల కొత్త పాడి సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణా లోనూ 1,525 కొత్త సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళా సంఘాలు రూ.20 లక్షల వరకు లభించే బ్యాంక్ రుణాలను ఉపయోగించుకొని పశు పోషణను విస్తరించాలని పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని 1964లో 19 సంఘాలతో ప్రారంభమై ప్రస్తుతం 50 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్‌తో 10,500 కోట్ల టర్నోవర్‌కి చేరిందని గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థకు పాల డెయిరీలు వెన్నెముక లాంటివన్నారు. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ అమూల్ ప్లాంట్‌ను చెన్నూరులో కూడా ఏర్పాటు చేస్తే మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మంచి మార్కె ట్ ఉంటుందని, దీనికి కేంద్రం సహకరించాలని కోరారు. రైతన్నకు అదనపు ఆదాయం అందించాలనే దృఢ సంకల్పంతోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, కిషన్‌రెడ్డి సహకారంతో ఈ పరిశ్రమను రాష్ట్రానికి తెచ్చినట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. కాగా కార్యక్రమం మొదలై ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతుండగానే ప్రజలు ఒక్కొక్కరుగా లేచి పక్కనే ఏర్పాటు చేసిన భోజనాల హాల్ వైపు వెళ్లారు. ఆ తర్వాత మంత్రి వివేక్, మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగించినప్పటికీ సభలో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. కేంద్రమంత్రి అమిత్‌షా ఈ సభకు రాకపోవడంపై అభిమానుల్లో నిరాశ వ్యక్తమైంది. అమూల్ సంస్థ నిర్వాహకులు రైతులకు భోజనాలు ఏర్పాటు చేసినా.. విధుల్లో ఉన్న పోలీసులకు భోజనాలు పెట్టకపోవడం వివాదానికి దారితీసింది. అమూల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పోలీసులకు, నిర్వాహకులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఎంపీ రఘునందన్‌రావు జోక్యం చేసుకుని పోలీసులకు సంస్థ తరఫున క్షమాపణలు తెలిపారు. ఆయనే చొరవ తీసుకొని పోలీసులకు భోజన ఏర్పాట్లు చేయించడంతో వివాదం సద్దుమణిగింది.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విజిలెన్స్ దర్యాప్తు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి వి.డి. సతీశన్‌తో మాట్లాడిన తర్వాత విజిలెన్స్ డైరెక్టర్ మనోజ్ అబ్రహామ్‌కు చట్టప్రకారం దర్యాప్తు చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. 2006లో ప్రపంచ బ్యాంకు నిధులతో రూ.215 కోట్ల అంచనా వ్యయంతో అంగమాలి నుంచి తిరువనంతపురం వరకు ఎంసీ రోడ్డు పునర్నిర్మాణాన్ని కేఎస్‌టీపీ చేపట్టింది. మలేసియాకు చెందిన సంస్థ, భగీరథ ఇంజినీరింగ్ సంయుక్త సంస్థ అయిన పాటీ-బెల్ ఈ పనులను చేపట్టింది. ప్రాజెక్టులో పనిచేసిన మలేసియా సివిల్ ఇంజనీర్ లీ సీ బీన్ నిర్మాణ పనుల సమయంలో పలు ఫిర్యాదులు చేశారని, అనంతరం మలేసియాకు తిరిగి వెళ్లిన ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఘటన అనంతరం 2006లోనే విజిలెన్స్ దర్యాప్తునకు ఆదేశాలు జారీ అయ్యాయని చెప్పారు. లీ సీ బీన్ రెండు ఆత్మహత్య లేఖలు రాసినట్లు సమాచారం ఉందని చెన్నితల తెలిపారు. వాటిలో ఒకటి ఆయన భార్యకు, మరొకటి సంస్థ డైరెక్టర్‌కు ఉద్దేశించినవని, వాటిలో జ్ఞానేశ్ కుమార్ పేరు స్పష్టంగా ప్రస్తావించినట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అయితే తాను ఆ లేఖను స్వయంగా చూడలేదని, మీడియా ద్వారా వచ్చిన సమాచారమే తనకు తెలుసని మంత్రి స్పష్టం చేశారు. కౌలాలంపూర్ నుంచి రాసినట్లు చెబుతున్న లేఖలోని అంశాలతో పాటు మొత్తం వ్యవహారాన్ని అప్పట్లో విజిలెన్స్ పరిశీలించిందని, అయితే 2006లో ప్రభుత్వం మారిన తర్వాత దర్యాప్తు ముందుకు సాగలేదని చెన్నితల ఆరోపించారు. ఈ కేసు అప్పట్లో మూసివేయబడిందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేయడం, చెల్లింపుల్లో జాప్యం చేయడం వంటి ఆరోపణలు ఫిర్యాదులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఫిర్యాదులోని అన్ని అంశాలపై విజిలెన్స్ దర్యాప్తు చేపట్టి, విచారణలో తేలే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు.

# స్తరించిన ఉపరితల ద్రోణి.. ఏపీలో మూడు రోజులపాటు వర్షాలు!

**తమిళనాడు నుంచి అరేబియా సముద్రం వరకు విస్తరించిన ద్రోణి**
**ఏపీలో రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**
**కోస్తా, రాయలసీమల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు**
**గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం**
**రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**



తమిళనాడు, కేరళ మీదుగా అరేబియా సముద్రం వరకు విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం, మన్నార్ గల్ఫ్ నుంచి ఉత్తర కేరళ మీదుగా తూర్పు మధ్య అరేబియా సముద్రం వరకు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీనికితోడు, దక్షిణ కర్ణాటక పరిసరాల్లోని ఉపరితల ఆవర్తనం కూడా ఈ ద్రోణిలో విలీనమైంది. ఈ వ్యవస్థల ప్రభావంతో దిగువ ట్రోపో ఆవరణంలో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. ఈ వాతావరణ మార్పుల వల్ల సోమవారం ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు కురవవచ్చని అంచనా. రాయలసీమలోనూ పలుచోట్ల జల్లులు పడే సూచనలు ఉన్నాయి. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఒకటి రెండు చోట్ల గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆదివారం తేలికపాటి వర్షాలు కురవవచ్చని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గడిచిన 24 గంటల్లో అనకాపల్లిలో 4 సెం.మీ., మందసలో 3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో కీలక ముందడుగు..
## క్లిష్ట దశను దాటాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు (ఆదివారం) సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. గత ఆరు నెలల్లో సుమారు 700 మీటర్ల మేర చేపట్టిన సొరంగం పనుల్లో పురోగతి సాధించామని వెల్లడించారు.

**2028 జూన్ నాటికి నీటిని అందించడమే లక్ష్యం..**

అవుట్‌లెట్ వైపు 450 మీటర్లు.. ఇన్‌లెట్ వైపు 250 మీటర్ల పనులు జరిగాయని మంత్రి తెలిపారు. మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన సొరంగంలో 79 శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. ఇంకా 9.1కిలోమీటర్ల మేర సొరంగం తవ్వకాల పనులు మిగిలి ఉన్నాయని వెల్లడించారు. 2028 జూన్ నాటికి నీటిని అందించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. రెండు వైపులా కలిపి ప్రస్తుతం రోజుకు సుమారు 8 మీటర్ల తవ్వకాలు జరుగుతున్నాయని వివరించారు. అదనపు యంత్రాలతో తవ్వకాల వేగం మరింతగా పెంచాలని అధికారులను ఆదేశించారు. జర్మనీ నుంచి లోకోమోటివ్.. అక్టోబరు చివరి నాటికి చేరే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. 2028 మే - జూన్ నాటికి టన్నెల్--1 అనుసంధానం చేస్తామని తెలిపారు. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 30 టీఎంసీలకు పైగా నీరు అందించడమే తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## కులగణన కోసం ప్రజా ఉద్యమం : మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన రాష్ట్రంగా నిలిచిందన్నారు. బీహార్‌తో పాటు తెలంగాణ కూడా కులగణన నిర్వహించిన రాష్ట్రంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు. కులగణన కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదని, దేశంలోని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల హక్కులకు సంబంధించిన అంశం అని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు. గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు కులగణన కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. సమావేశాలు, ప్రజా సభలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రెస్ కాన్ఫరెన్సుల ద్వారా కులగణన ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అన్ని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలు ఐక్యంగా నిలబడి సామాజిక న్యాయం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటం, నిజాం వ్యతిరేక పోరాటాల్లో ప్రజల ఐక్యతే విజయానికి కారణమైందని ఆయన గుర్తు చేశారు. కాబట్టి అదే స్ఫూర్తితో ఇప్పుడు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన సూచించారు. అనేక వెనుకబడిన వర్గాలకు ఇప్పటికీ తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆయన ఆవేదన చెందారు. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి శాసనసభ, పార్లమెంట్ వరకు అన్ని స్థాయిల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ తీర్మానం చేసిందని ఆయన గుర్తు చేశారు

## ముగిసిన ఆసియా క్రీడలు

(మొదటి పేజీ తరువాయి)



ముగిసాయి. వచ్చే ఆసియా క్రీడలు ఖతార్‌లో జరుగనున్నాయి. ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ అధ్యక్షుడు షేక్ జొవాన్ బిన్ హమద్ అల్ థానీ చేతుల మీదుగా ఖతార్ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ క్రీడలకు సంబంధించిన టార్చ్‌ను అందుకున్నారు. ఈ మేరకు క్రీడల ఆతిథ్య హక్కులను జొవాన్ ఖతార్ ప్రధాని రహ్మాన్‌కు అధికారికంగా బదిలి చేశారు. ఇక జపాన్‌లో అయినగోయా వేదికగా జరిగిన ఈ మెగా క్రీడలు అభిమానులను కనువిందు చేశాయి. ఆదివారం ముగింపు వేడుకలు కనుల పండవగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఫైర్ వర్క్ అభిమానులను అలరించాయి. ముగింపు వేడుకల్లో భారత జట్టుకు స్టార్ షూటర్ నీరూ దండా సారథ్యం వహించారు. ఈసారి నీరూ భారత పతాకధారిగా వ్యవహరించారు. ఈ ఆసియా క్రీడల్లో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలు ఉన్నాయి. చైనా 169 పసిడి, 89 వెండి, 83 కంచులతో సహా రికార్డు స్థాయిలో 341 పతకాలు సాధించి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచింది. జపాన్ 83 స్వర్ణాలతో సహా 269 పతకాలతో రెండో, దక్షిణ కొరియా 39 పసిడితో కలిపి 150 పతకాలను గెలిచి మూడో స్థానాన్ని దక్కించుకుంది.

# ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి.. ఒకరి మృతి

**ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా డ్రోన్ల దాడి**
**సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ప్లాంట్ దాదాపు ధ్వంసం**
**దాడిలో ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు**
**దాదాపు రూ.400 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్‌లోని భారతీయ ఫార్మా కంపెనీపై భీకర దాడి జరిగింది. రష్యా ప్రయోగించిన డ్రోన్లు సుమీ నగరంలోని 'కుసుమ్ గ్రూప్'కు చెందిన ఫార్మా ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో ప్లాంట్‌లోని ప్రధాన నిర్మాణం దాదాపు పూర్తిగా ధ్వంసమైంది. డ్రోన్లు దాడి చేసిన ప్రాంతం నుంచి భారీగా పొగ కమ్ముకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ దాడి వల్ల సుమారు రూ.400 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విశేషమేమిటంటే.. రెండేళ్లకు పైగా యుద్ధం జరుగుతున్నప్పటికీ, ఈ ప్లాంట్ నిరంతరాయంగా ఉత్పత్తిని కొనసాగిస్తూనే ఉంది. తాజా దాడితో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. భారతీయుడైన రాజీవ్ గుప్తా నేతృత్వంలో కుసుమ్ గ్రూప్ నడుస్తోంది. ఈ సంస్థ 1994లో భారతీయ ఔషధాలను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసే డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమై, ఆ తర్వాత సొంత బ్రాండ్లను మార్కెటింగ్ చేసింది. 2009లో సుమీ నగరంలో తయారీ ప్లాంట్‌ను స్థాపించింది. ఈ గ్రూప్ ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ వంటి 9కి పైగా దేశాలకు 50 రకాల జనరిక్ ఔషధాలను విక్రయిస్తోంది. గత కొంతకాలంగా రష్యా.. చవకైన, వేగవంతమైన షాహెద్ డ్రోన్లతో ఉక్రెయిన్‌పై నిరంతరం దాడులు చేస్తోంది. ఈ డ్రోన్లను అడ్డుకోవడం ఉక్రెయిన్ వాయు రక్షణ వ్యవస్థలకు సవాలుగా మారింది. ఇదే సమయంలో, ఉక్రెయిన్ కూడా దేశీయంగా తయారుచేసిన 'ఎఫ్‌పీ-7' బాలిస్టిక్ క్షిపణిని ఈ వారంలో తొలిసారిగా ప్రయోగించినట్లు ప్రకటించింది. దీని పరిధి సుమారు 250 కిలోమీటర్లు కావడం గమనార్హం.



# సంక్షేమం , అభివృద్ధిలో దూసుకుపోతున్న కూటమి.






**కృష్ణాజిల్లా : అక్టోబర్ 04 ;**

అవనిగడ్డ నియోజకవర్గం, ఘంటసాల మండలం లో ఉన్నటువంటి గ్రామపంచాయతీలు గోగినేని పాలెం , చిన కల్లేపల్లి, పాప వినాశనం తెలుగుదేశం, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, అధ్యక్షులు మాట్లాడుతూ, ఆ గ్రామాలలోని సమస్యల గురించి వివరించారు. గోగినేని పాలెం గ్రామంలో డ్రైనేజీ, త్రాగునీరు, సమస్య ఉందని, వీధి దీపాలు బాగానే ఉన్నాయని, సీసీ రోడ్లు కొంత సమస్య ఉందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, అధ్యక్షులు పీహెచ్ రవి తెలిపారు. చిన కళ్ళేపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉందని , సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి దీపాలు బాగానే ఉన్నాయని జనసేన పార్టీ అధ్యక్షులు కంచర్ల పవన్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా చల్లపల్లి మండలం, వెలివోలు గ్రామంలో డ్రైనేజీ మరియు సీ సీ రోడ్లు సమస్య ఉందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మురాల వీర వెంకట నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు కొడాలి రామకృష్ణ సూచించారు. పాప వినాశనం గ్రామంలో డ్రైనేజీ, త్రాగునీరు , సీ సీ రోడ్లు,, వీధి దీపాలు బాగానే ఉన్నాయని జనసేన పార్టీ అధ్యక్షులు , భీమరాజు, నాయకులు శివాజీ చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకర వీరయ్య చౌదరి కూడా అన్నారు. కానీ ఎస్ సి కాలనీలో మాత్రం సిసి రోడ్లు, డ్రైనేజీ కొంత సమస్య ఉందని, త్రాగునీరు, వీధి దీపాలు బాగానే ఉన్నాయని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకవైపు అభివృద్ధి, మరోవైపు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి కులం, మతం, భాష , పార్టీ బేధం లేకుండా సూపర్ సిక్స్ పథకాలు అందాయని అన్నారు . ఆయా పంచాయతీలలో ఎంతమందికి పింఛన్లు ఇస్తున్నారో పేర్కొన్నారు. నిరుపేదలకు ఇళ్ళు,, కొత్త పెన్షన్లు , నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి గురించి అడుగుతున్నారని క్లుప్తంగా చెప్పారు. ఎప్పుడు జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని ప్రజలు అంటున్నారని వ్యాఖ్యానించారు.పి – 4, ఇంటి పన్ను, జన గణన, సర్ సర్వే ఎంత శాతం పూర్తి అయ్యిందో కూడా చెప్పడం జరిగింది. ఆ నియోజకవర్గం డైనమిక్ శాసనసభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం ఒక కార్యకర్తల పని చేస్తున్నారని స్పష్టం చేశారు. పైన తెలిపిన సమస్యలకు ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కారం చేయాలని ప్రజలు కోరారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని వాళ్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంటింట ప్రచారంలో భాగంగా కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించినటువంటి సూపర్ సిక్స్ పథకాలు గురించి 100% పూర్తి అయిందని ప్రకటించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నట్టు ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అని కొనియాడారు. ఆ గ్రామాలలో కూటమి లో చిన్నచిన్న విభేదాలు ఉండడం సహజమేనని, సమన్వయంగానే పనిచేస్తున్నామని గుర్తు చేశారు. .కొత్త పెన్షన్లకు సంబంధించి అర్హులైన వాళ్లను గుర్తించి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని ప్రకటించారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా జనసేన క్షేత్రస్థాయి పర్యటనలు



**అనంతగిరి అక్టోబర్ 5 :**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా జనసైనికులు గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు చేరువ కావాలని ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని జీనాబాడు, పినకోట, కివర్ల పంచాయతీల్లో ఆయన పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కివర్ల పంచాయతీ జాలడ గ్రామంలో ఆయనకు మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మురళి హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ పర్యటనలో పార్టీ మండల కార్యదర్శి పాంగి లక్ష్మణ్, బి. సంజీవరావు, సాగర మధు, డి. చంటి, వివిధ పంచాయతీల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# కడియం లో భారీ అన్న సమారాధన.

కడియం : వినాయక చవితి నవరాత్రి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కడియం గ్రామం లోని భాస్కర రామ నగర్ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. తెల్లవారుజాము నుండీ ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని, పిండివంటలతో కూడిన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కడియం తాజా మాజీ ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, టీవీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి, కడియం మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని తదితరులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.



## మీ మార్ట్... (మీది... నాది.. మనందరిదీ..)

**ప్రారంభించిన మాజీ ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్**



కడియం మండలం దుళ్ళ గ్రామంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లో ప్రారంభించిన మీమార్ట్ మీది నాది మనందరిదీ అనే ఒక వినూత్న రాష్ట్రంలోని నిత్యవసర సరుకులు యొక్క అధిక ధరల నియంత్రణ ముఖ్య ఉద్దేశంతో ప్రతి నిరుపేదలకు ప్రజలకు నిత్యవసర సరుకుల ను తక్కువ ధరకు అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం మీమార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని కడియం మండలంలో సుమారు నాలుగు కడియపులంక వీరవరం జేగురుపాడు దుల్ల లో రేషన్ షాపు 43 డీలర్ వెంకటరమణ ఆదివారం ప్రారంభించడం జరిగిందని.. దీని యొక్క ప్రధాన ఉద్దేశం పేదవాడికి నిత్యవసర సరుకులు నిరంతరం తక్కువ రేట్ కి అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రజలందరూ దీన్ని వినియోగించుకుని లబ్ధి చేకూరాలని మాజీ ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్ అన్నారు. కడియం మండల ఎమ్మెస్ ఓ ప్రభాకర్ మాట్లాడుతూ మీ మార్ట్ నాణ్యమైన తక్కువ రేటు గల వస్తువులను ప్రజలకు అందించడం జరుగుతుందని మీ మార్ట లో ఏ విధమైన అవకతవకులు జరిగిన ఉన్నత అధికారులకు నాయకులకు తెలిపారచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, కూటమి వినాయకులు జనసేన యువ నాయకులు సురపురెడ్డి భరత్, గ్రామ అధ్యక్షులు తూము శ్రీను, తెలుగుదేశం సీనియర్ నాయకులు కంటిపూడి శ్రీనివాస్, ఈదర నందీశ్వరరావు, చిట్టూరి వెంకన్న చౌదరి, దుళ్ళ గ్రామం మాజీ సర్పంచ్ చిట్టూరి అమ్మిరాజు, ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, దుళ్ళ హై స్కూల్ పాఠశాల చైర్మన్ గుత్తి బసవలింగం, గుత్తి సత్యనారాయణమూర్తి, ఉడత ఆదినారాయణ, బూడిద వీరబ్రహ్మం, కాయల సత్యనారాయణ, పత్తి సూర్య ప్రకాష్ రావు, కూటమ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కె పి హెచ్ బి కాలనీలో ఘనంగా స్నేహితుని జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, స్థానికులు.**

**కూకట్పల్లి అక్టోబర్ 4 :**



కె పి హెచ్ బి కాలనీ ఫోర్త్ ఫేస్ లోని ఎల్ఐసి ఫ్లాట్స్ 2 వెంచర్లో నివాసం ఉంటున్న సిద్దు యొక్క జన్మదిన వేడుకలను స్నేహితులు మరియు కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన కార్యక్రమంలో స్నేహితులు సూరిబాబు,బుచ్చిబాబు,చావా రవి,మక్దుమ్,సుధీర్,సంతోష్,వెంకట్,బాబాజీ, నర్సింహ, నిఖిల్, ఆదిత్య మరియు కాలనీ అసలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి.

**కాకినాడ జిల్లా : అక్టోబర్ 04 ;**



తుని గాంధీ సత్రం వంటశాలలో ఒక మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమెపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతురాలు ది తుని మండలం, ఎన్ఎస్ వెంకటనగరం గ్రామానికి చెందినట్లు గుర్తించారు. అయితే పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

## అనుమానంతో హత్య చేసిన ప్రియుడు.

**కడప జిల్లా అక్టోబర్ 04 ;**



కడప సికె దిన్నెలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. శ్రీను అనే వ్యక్తి తన ప్రియురాలు షేక్ శంషాద్ బేగం ను అనుమానంతో కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. అనంతరం అదే కత్తితో తన గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ ఘటనతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. అతడు ను అక్కడ రిమ్స్ లో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

## అంగన్వాడీలకు ఘన సన్మానం.

**పశ్చిమగోదావరి జిల్లా అక్టోబర్ 04 ;**



ఆకివీడు మండలం, ఐ భీమవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఆ అంగన్వాడీలను, గర్భిణీ స్త్రీలను సన్మానించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పు రస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్ భాగంగా ఆ సన్మానం జరిగింది. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు ఎంవీఎస్ నాగమణి ఆధ్వర్యంలో కె సురేష్ వర్మ, రాకేష్ రాజు, నాగరాజుల సహకారంతో శాలువాతో సత్కరించి పౌష్టికహార కిట్లు అందజేశారు.

యువ వెలుగు
PRGI: TGTEL/26/A6429
E-Paper, www.yuvavelugu.com
తెలుగు దిన పత్రిక

## కూటమి నేతలతో మంత్రి కీలక సమావేశం.

**డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లా : అక్టోబర్ 04 ;**



రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ఆ జిల్లా కూటమి నేతలతో కీలక సమావేశం నిర్వహించారు అయితే ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కోసం 5 గురు నేతలు దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా తమకు ఆ అవకాశం ఇవ్వాలని ఆయనను కోరారు. చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. రిజర్వేషన్ లు ఖరారయ్యాక ఆ చైర్మన్ ఎంపికపై తగ్గిందా నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## సొంత పార్టీ నేతలకు వార్నింగ్ ఇచ్చిన శాసనసభ్యులు.

**యన్ టి ఆర్ జిల్లా : అక్టోబర్ 04 ;**



తిరువూరు నియోజకవర్గం డైనమిక్ శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సోషల్ మీడియాలో ఒక టీచర్ ను కొట్టారని వెలుపడ్డాయి. దీనిపై ఆయన తీవ్రంగా స్పందించారు. విజయవాడ పార్లమెంటు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అనుచరులే తనపై అసత్య ప్రచారాలను చేస్తున్నారని మండిపడ్డారు. మరోసారి అటువంటి ఆరోపణ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని విమర్శించారు. రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తనపై చేసిన ఆరోపణలపై ధ్వజమెత్తారు. అటువంటి సాక్ష్యాలు ఉంటే బయట పెట్టాలని సవాల్ విసిరారు.

## డబ్బులతో ఉద్యోగి పరారు.

**విశాఖపట్నం జిల్లా అక్టోబర్ 04;**



విశాఖ మల్కాపురంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది .79వ వార్డు జనతా కాలనీ సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ కార్యదర్శి దే ముడి బాబు ఈనెల పింఛన్ల పంపిణీ కోసం ఉంచిన రూపాయలు 2.17 లక్షల ప్రభుత్వ నిధులతో పరారయ్యాడు. సంబంధిత లబ్ధిదారులకు అందజేయల్సిన సొమ్మును కాజేసి అజ్ఞాతంలోకి వెళ్ళాడు. అతనిపై అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి నాగరాజు అక్కడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రధానమంత్రి ఆవాస్ ఇళ్ళు సాధించాం.

**గుంటూరు జిల్లా : అమరావతి : అక్టోబర్ 04;**



నూజివీడు డైనమిక్ శాసనసభ్యులు, గృహ నిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో 3 లక్షల ప్రధానమంత్రి ఆవాస్ ఇళ్ళు సాధించగలిగామని ఆయన అన్నారు. ఇల్లు అంటే నాలుగు గోడలు కాదు, పేదల భవిష్యత్తు అని చెప్పారు. 2029 నాటికి పేదవాడు ఇల్లు లేకుండా ఉండకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు. గత ప్రభుత్వం వైసిపి హాయంలో పథకంలో దోపిడీ జరిగిందని మండిపడ్డారు. పేదలు వాటిని నిర్మించుకుంటే బిల్లులు చెల్లించలేదని వైసీపీని విమర్శించారు.

## ఇళ్ళ మంజూరుకు కేంద్రమంత్రి అంగీకారం.

**గుంటూరు జిల్లా అక్టోబర్ 04;**




తెనాలి నియోజవర్గం, మండలం, బుర్రిపాలెం సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో మరో 6 లక్షలు ఇళ్ళు మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ అంగీకరించారని ఆయన తెలిపారు. అయితే 9 తొమ్మిది లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కోరగా , ప్రస్తుతం 3 లక్షల ఇళ్లు మంజూరయ్యాయని వెల్లడించారు. మిగిలినవి దశలవారీగా అందిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. శివరాజు సింగ్ చౌహన్ ను మధ్యప్రదేశ్ తో పాటు రాష్ట్రానికి మామగా అభివర్ణించారు.

## ఓణీల వేడుకల్లో పాల్గొన్న డైనమిక్ శాసనసభ్యులు.

**ఏలూరు జిల్లా : అక్టోబర్ 04 ;**



కొయ్యలగూడెం మండలం, దిప్పకాయలపాడు గ్రామానికి చెందిన సూరి శివకుమార్ కుమార్తె ఓణీల వేడుకల్లో పోలవరం డైనమిక్ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఆ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వేడుకల్లో పాల్గొని వాళ్లను అభినందించారు. కార్యక్రమంలో మారిశెట్టి సాయి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంనగర్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధానికి నిర్ణయం.

**ఏకగ్రీవంగా గ్రామ సభ తీర్మానం.**

**నిబంధనను అతిక్రమిస్తే 10.000/- రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్యలు.**

**నిజాం నగర్ సర్పంచ్ :-- వింజమూరి శశికళ శేఖర్.**

**డిండి (గుండ్లపల్లి) అక్టోబర్ 04**



నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలంలోని నిజాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో తేది: 04-10-2026 ఆదివారం నుండి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు, యువత, మహిళల అభిప్రాయం మేరకు గ్రామ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ గ్రామంలో పూర్తి స్తాయిలో సంపూర్ణ మద్యపాన నిషేదం. బెల్ట్ షాపులతో పాటు నాటుసారా, గుడంబా తయారికి స్వస్తి పలకాలని నిర్ణయించారు. మద్యపానం వల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు ఏర్పడటమే కాకుండా యువత భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు మహిళల భద్రత, కుటుంబ సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఎవరైనా ఈ నిర్ణయాన్ని అతిక్రమించి మద్యం అమ్మితే 10.000/- రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్యలు. ఎవరైనా అమ్మినట్లు ఆదారాలతో నిరూపిస్తే వారికి 2000/- రూపాయలు నజరానా ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరు పాల్గొని మద్యపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, ఆదర్శవంతమైన గ్రామ నిర్మాణంలో అందరూ కలిసి పనిచేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. "మద్యపాన రహిత గ్రామం -- ఆరోగ్యకరమైన కుటుంబం"అనే లక్ష్యంతో గ్రామంలోని ప్రజలందరూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ తెలిపారు..



గ్రామపంచాయతి కార్యాలయము, నిజాంనగర్
మం॥ గుండ్లపల్లి, (డిండి) జిల్లా నల్లగొండ. తెలంగాణ

శ్రీమతి వింజమూరి శశికళ
సర్పంచ్
సెల్ : 9640008048, 6281863340
తేది. 04 · 10 · 2026

- నిజాంనగర్ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి నిర్ణయం...
- ఏకగ్రీవంగా గ్రామ సభ తీర్మానం...
- నిభంధన అతిక్రమిస్తే 10.000/- రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్య....
- ప్రజా ఆరోగ్యం దృష్ట నిర్ణయం.

నల్లగొండ జిల్లా డిండి (గుండ్లపల్లి)మండలంలోని నిజాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో తేది: 04-10-2026 ఆదివారం నుండి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు, యువత, మహిళల సమక్షంలో, గ్రామ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ గారు పూర్తీ స్థాయిలో సంపూర్ణ మద్యపాన నిషేదం. బెల్ట్ షాపులతో పాటు నాటుసారా, గుడంబా తయారికి స్వస్తి పలకాలని నిర్ణయం తీసుకున్నారు.

మద్యపానం వల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు ఏర్పడటమే కాకుండా యువత భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు మహిళల భద్రత, కుటుంబ సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది.

గ్రామ ప్రజలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయం మేరకు గ్రామంలో ఈ నిర్ణయాన్ని అతిక్రమించి మద్యం అమ్మితే **10.000/- రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్యలు.** ఎవరైనా అమ్మినట్లు ఆదారాలతో నిరూపిస్తే వారికి **2000/- రూపాయలు నజరానా** ఇస్తామని ప్రకటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని మద్యపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, ఆదర్శవంతమైన గ్రామ నిర్మాణంలో మేమందరం కలిసి పనిచేస్తామని హామీ ఇవ్వటం జరిగింది.

"మద్యపాన రహిత గ్రామం – ఆరోగ్యకరమైన కుటుంబం" అనే లక్ష్యంతో గ్రామంలోని ప్రజలందరూ అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది.

ఇట్లు
V. Shashikala
సర్పంచ్
గ్రామపంచాయతి, నిజాంనగర్,
మం॥ గుండ్లపల్లి,(డిండి) జిల్లా నల్లగొండ.

# రోస్టర్ సవరణ సాధనకై ఉద్యమించాలి.

**బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు**

**దేవరకొండ డివిజన్ అక్టోబర్ 04,**




మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఠాగూర్ ఆడిటోరియంలో గల మెత్తిన బహుజన మేధావి, అంబేద్కరైట్, ప్రభుత్వ రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. యేకుల రాజారావు పాల్గొని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఆదివారం రోస్టర్ సవరణ విధానంపై మాల విద్యార్థి నిరుద్యోగ,ఉద్యోగుల సభ ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి బహుజన మేధావులు, ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు విద్యార్థులు ప్రజా సంఘాలు బీసీ సంఘ నాయకులు గిరిజన సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన బహుజన మేధావి, అంబేద్కరైట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు మాట్లాడుతూ..రోస్టర్ సవరణ పేరుతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధమైన ప్రాతినిధ్యాన్ని కాలరాస్తున్నారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకం. ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత లోపించింది. మాలల జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా దక్కడం లేదు. రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే సవరించి రోస్టర్ లో 1 నుండి 20 లోపు 2 మాలలకు కేటాయించాలని చట్టబద్ధంగా అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మాలల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరుగుతున్న ఈ విధానంపై అందరూ రాష్ట్రంలో ఉన్న మాల ఉద్యోగస్తులు మాల మేధావులు మాల సంఘాలు ఏకమై మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మేధావులు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు చంద్రమౌళి, గోకమల్ల ఆంజనేయులు, నారిమల్ల భాస్కర్, మేకల చెన్నయ్య, శీను, చేపూరి మురళి గండి మల్ల సుగ్రీవులు, రాష్ట్రంలోని పలువురు మేధావులు,సంఘాల నాయకులు, ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# దళిత మహిళపై దాడిని తీవ్రంగా ఖండించిన ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్

**బాధితురాలికి తక్షణమే న్యాయం చేయాలి: నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి డిమాండ్**

**దేవరకొండ డివిజన్ అక్టోబర్ 04, .**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పేక మల్లెపల్లి గ్రామంలో విలేజ్ ఆర్గనైజేషన్ ( వీ ఓ) ప్రతినిధి గణపల్లి మాధవి అనే దళిత మహిళపై కొప్పుల అమర్‌నాథ్ అనే వ్యక్తి దుర్భాషలాడుతూ భౌతిక దాడికి పాల్పడటాన్ని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజాసేవలో ఉన్న దళిత మహిళపై బహిరంగంగా దాడి చేయడం, అవమానకరంగా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహిత (బీ ఎన్ ఎస్) సెక్షన్ల కింద కేసు నమోదైనప్పటికీ, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.సంఘాల నిధుల విషయంలో ఏవైనా సందేహాలు లేదా ఆరోపణలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలే తప్ప, ఇలా రౌడీయిజానికి దిగి మహిళల గౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. బాధితురాలు గణపల్లి మాధవికి ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ పూర్తి అండగా ఉంటుందని, పోలీసులు త్వరితగతిన సమగ్ర విచారణ జరిపి బాధితురాలికి తగిన న్యాయం అందించాలని, నిందితుడిని చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని భిక్షపతి డిమాండ్ చేశారు.



Editor P. Mahesh Goud, Rachakonda printer's & publication's, Sri balaji printing press, H.No:-5-2-396, Venkateshwara colony, saheb nagar, Rangareddy, 500070
PRGI: TGTEL /26/A6429 office address : #5-4-183, Twin city towers complex, Abids, Hyd-500001, TG. yuvavelugu@gmail.com. Contact number : 9908 502 602